

జీవన ఎరువులతో అధిక దిగుబడి

ప్రజాశక్తి- పుంగనూరు: జీవన ఎరువుల వాడకంతో మొక్కలు వేగంగా ఎదిగి, ఆకులు పచ్చగా, ఆరోగ్యంగా ఉంటుందని బయో ఫ్యాక్టర్ ఆర్ఎం గంగాధర్ నాయుడు తెలిపారు. శుక్రవారం మండలంలోని చదళ్ల గ్రామంలో రైతు హరినాథ్‌రెడ్డి పొలంలో జీవన ఎరువుల వినియోగాలపై రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జీవన ఎరువులు రసాయన ఎరువులతో పోలిస్తే జీవన ఎరువులు పంటకు మేలు చేస్తాయని, నేలసారవంతం పెరుగుతుందని పేర్కొన్నారు. కాలీఫ్లవర్ సాగులో జీవన ఎరువులు వాడటం వల్ల నాణ్యమైన దిగుబడి వస్తుందని రైతులకు వెల్లడించారు. బయోఫ్యాక్టర్ ప్రతినిధులు జీవన ఎరువుల ప్రయోజనాలు, వినియోగ విధానాన్ని రైతులకు వివరించారు. ఇన్‌టి సుదర్శన్ నాయుడు, ఎస్‌బి.ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.



ఉచిత బియ్యం.. అక్రమార్కుల భోజ్యం



- పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం
- కార్డుదారుల నుంచి కొనుగోలు పాలిష్ పట్టించి సన్నబియ్యంగా మార్చి విక్రయాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం అక్రమార్కుల బొజ్జలు నింపుతున్నాయి. రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబాలకు కాస్త ఆసరాగా ఉంటాయనుకుంటే పెద్దలకు కాసులు కురిపిస్తున్నాయి. పాలిష్ పేరుతో సన్నగా మారి తిరిగి ప్రజల చెంతకే చేరుతున్నాయి. ఇలా నిత్యం ఎక్కడో చోట రేషన్‌బియ్యం తరలిస్తున్న వాహనాలు పట్టుబడుతుండడంతోపాటు అక్రమార్కులపై కేసులు కూడా నమోదవుతున్నాయి. అయినా ఈ వ్యాపారం మాత్రం ఆగడం లేదు.

ప్రజాశక్తి- పుంగనూరు

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించి ప్రతినెలా వారికి చౌక దుకాణాల ద్వారా బియ్యం, గోధుమపిండి, చక్కెర వంటి నిత్యావసర వస్తువులు నామమాత్రపు ధరలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్నాయి. పోషకాహార లోపంతో ఎవరూ బాధపడకూడదని పోర్టీఫైడ్ బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నాయి. ఈబియ్యం ఎంతో ఆరోగ్యకరమని చెబుతున్న చాలా మందికి అవగాహన లేక చౌకగా అమ్మేసుకుంటున్నారు. ఇదే అదునుగా కొందరు రేషన్ డీలర్లు, కిరాణా వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై కార్డుదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోళు చేసి పాలిష్ పట్టించి తిరిగి ప్రజలకు అధిక ధరలకు అమ్ముకుంటూ, కార్డుదారుల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని తమిళనాడు, బెంగళూరు ప్రాంతాల్లో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతినెలా రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతున్నా అధికారుల చర్యలు నామమాత్రంగా ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

తక్కువ ధరకు కొనుగోలు.. అధిక ధరకు అమ్మకాలు

చౌక దుకాణాల బియ్యం అక్రమవ్యాపారం జోరుగా సాగుతుంది. ఒక చౌకదుకాణ పరిధిలో 100 మంది లబ్ధిదారులు ఉంటే అందులో కేవలం 50 నుంచి 60 శాతం మంది మాత్రమే బియ్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. మిగతావారు వాటిని విక్రయించి డబ్బులు తీసుకుంటున్నారు. ఇదే అదునుగా భావించిన అక్రమ వ్యాపారులు వారి నుంచి తక్కువ ధరకు కొనుగోళు చేసి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. మరికొందరు లబ్ధిదారులు వద్ద డీలర్లు వేలిముద్రలు తీసుకొని వారికి ఇవ్వవలసిన బియ్యం బదులుగా నగదు ఇస్తున్నారు. ఆ తర్వాత బియ్యాన్ని ఎక్కువ ధరకు నల్లబజారుకు తరలించి విక్రయిస్తున్నారు.



50 మెట్రిక్ టన్నుల బియ్యం పక్కదారి

పుంగనూరు నియోజకవర్గ కేంద్రంలో నుండి 3 మండలాలకు సివిల్ సప్లై నుంచి 100 మెట్రిక్ టన్నులు ప్రతి నెలా సరఫరా చేస్తున్నారు. పుంగనూరు, చౌడేపల్లి, పెద్దపంజాణి మండలాలకు ప్రతినెలా వంద మెట్రిక్ టన్నులు బియ్యం 131 చౌక దుకాణాలకు ప్రభుత్వం సరఫరా చేస్తుంది. వీటిలో 50 నుండి 60 మెట్రిక్ టన్నుల బియ్యం పక్కదారి పడుతున్నదని విశ్వసనీయ సమాచారం. పుంగనూరు అర్బన్ రూరల్ పరిధిలో 58 చౌక దుకాణాలకు 30849 రేషన్ కార్డులకు 5145 మెట్రిక్ టన్నులు బియ్యం, చౌడేపల్లి 33 చౌక దుకాణాలకు 13472 రేషన్ కార్డులకు గాను 2084 మెట్రిక్ టన్నుల బియ్యం, పెద్దపంజాణి మండలం 40 రేషన్ చౌక దుకాణాలకు గాను 17285 రేషన్ కార్డులకు గాను 2832 బియ్యం సరఫరా చేస్తున్నట్లు గోడౌన్ ఇంచార్జ్ రమేష్ తెలిపారు.

చెప్పుకోలేని వ్యథ

- మరుగుదొడ్లు లేక అవస్థలు
- తాగునీటికీ కరువే..
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు
- నిర్మాణ దశలో కొన్ని..
- శిథిలావస్థలో మరికొన్ని..




శిథిలావస్థలో ఉన్న మరుగుదొడ్లు, నిర్మాణ దశలో ఆగిపోయిన మరుగుదొడ్లు

మండల కేంద్రంలోని కొన్ని ఉన్నత పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో బాలికలతో పాటు, మహిళా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ నాడు -నేడు పనుల కింద పాఠశాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, నూతన భవన నిర్మాణాలు చేపడుతున్నామని చెబుతున్నా కొన్ని పాఠశాలల్లో కనీస మరుగుదొడ్లు కూడా లేక పాఠశాల విద్యార్థినులు నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి.

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి

మండలంలోని ఉన్నత పాఠశాలల్లో కనీస వసతులు కరువై బాలికలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వివిధ పథకాల కింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్నప్పటికీ పలు దశలో నిలిచిన నిర్మాణాలు, మరమ్మతులు, మరికొన్ని చోట్ల శిథిలావస్థకు చేరిన మరుగుదొడ్ల వలన విద్యార్థినులకు అవస్థలు తప్పడం లేదు. ప్రభుత్వం నాడు -నేడు పనుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా మార్చుతామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో కాంట్రాక్టర్లు, అధికారులు, పాఠశాలల యాజమాన్యల నిర్లక్ష్యం వలన మౌలిక వసతుల కరువు కనిపిస్తూనే ఉంది.

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 248 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి తాగునీటి సౌకర్యం లేదు, మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్రఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉన్న పాత మరుగుదొడ్లు నిర్వహణ లేక తాళాలు వేయడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. కొత్తగా నిర్మించిన భవనాల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేసినప్పటికీ, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదన్న కారణంతో వాటిని ఉపయోగించవద్దంటూ ఆంక్షలు విధించారు. దీంతో బాలికలకు ఆరుబయటకు వెళ్లాల్సి వస్తోంది. స్కూల్ బిల్డింగ్ పనులు ప్రారంభించి ఏళ్లు గడిచిపోతున్నాయి, భవన నిర్మాణం చివరి దశలో ఉండగా నిధులు రాలేదన్న కారణంతో పనులు నిలిచిపోయాయి.

గత ప్రభుత్వంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ఇప్పటి ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయలేదని వారు చెబుతున్నారు. తమకు బిల్లులు వచ్చే వరకు భవనాలను వాడుకోకూడదని కొందరు కాంట్రాక్టర్లు అజమాయిషి చేస్తున్నారు. ఫలితంగా బాలికలు కాలకృత్యాలు తీర్చుకోవడానికి గోడల పక్కన, చెట్ల చాటుకు వెళ్లాల్సిన దుస్థితి. ఈ పరిస్థితి బాలికల తల్లిదండ్రులను తీవ్రంగా కలిచివేస్తోంది. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ఎస్‌సి, విద్యాశాఖ అధికారులకు పలుమార్లు విన్నవించినా ఎలాంటి ఫలితం లేదని తెలుస్తోంది. నిధులు మంజూరు కాకుండా తాము ఏమీ చేయలేమని అధికారులు చేతులెత్తేస్తున్న పరిస్థితి.

ఇటీవల ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి పాఠశాలను సందర్శించి సమస్యలను పరిశీలించారు. పాఠశాల విద్యార్థినులు సమస్యలను ఎంపిడిఓ తెలియజేయడంతో ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలోనే గడిపే విద్యార్థినులు మరుగుదొడ్ల సౌకర్యం లేక ఎంతటి మానసికంగా ఎంత ఇబ్బంది పడుతున్నారో ఊహించుకుంటే వారి బాధ వర్ణణాతీతం. బాలికల గౌరవం, ఆరోగ్యం కాపాడాలంటే వెంటనే మరుగుదొడ్లకు తాళాలు తొలగించి వినియోగంలోకి తేవాలి, నిర్మాణదశలో ఉన్న వాటిని పూర్తి చేసి వెంటనే బాలికలకు అందుబాటులోకి తీసుకురావాలని బాలికల తల్లిదండ్రులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



బాలికల పాఠశాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎమ్మెల్యే



అంగన్వాడీలకు 5జీ ఫోన్లు అందిస్తున్న ఎమ్మెల్యే గురజాల

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల సంరక్షణ, పౌష్టికాహారం అందించే విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. నియోజకవర్గంలోని 227 మంది అంగన్వాడీ కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన 5జీ స్మార్ట్ ఫోన్లను శుక్రవారం ఎమ్మెల్యే వారి కార్యాలయంలో పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమసేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, సీడీపీవో శ్యామ్ సుగుణ కుమారి, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల అమ్మకం

ప్రజాశక్తి- శాంతిపురం: రాళ్ళబూదుగురు గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ద్వారా తయారు చేయబడిన సేంద్రియ ఎరువులను ఒక కేజీ రూ.10ల చొప్పున 2 టన్నులు రైతులకు విక్రయించడం జరిగిందని ఎంపీడీవో ఏపిఆర్.కుమార్ తెలిపారు. రాళ్ళబుదుగురు గ్రామపంచాయతీలోని షెడ్డు ద్వారా సుమారు రెండు నెలల కాలవ్యవధిలో 6 టన్నులు ఎరువులు తయారు చేయబడిందని, ప్రస్తుతం గ్రామంలోని ఉద్యానవనం పంటలకు 2000 కేజీలు సేంద్రియ ఎరువులు అమ్మకం జరిగిందనానరు. మిగతా 4 టన్నులు ఇంకొక 20 రోజుల్లో రైతులకు విక్రయిస్తామని తెలిపారు. ఈ సేంద్రీయ ఎరువుల ద్వారా పంటల దిగుబడి ఎక్కువగా ఉన్నందున రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. మండలంలోని శివరామపురం, దండికుప్పం, మొరసనపల్లి, కడపల్లి ఎంకె.పురం గ్రామపంచాయతీలలో సంపద తయారీ కేంద్రాల ద్వారా మరోనెలలో సేంద్రియ ఎరువుల విక్రయాలు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శి కెవై.శివశంకరయ్యను అభినందించారు. డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వరన్న, రెస్కో డైరెక్టర్ బసవరాజు, సర్పంచ్ లక్ష్మీ మురుగేష్, యూనిట్ ఇంచార్జ్ మనీ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్, సిఆర్‌పి హిమబిందు, ఎస్ఎంసి ఛైర్మన్ ప్రకాష్ పాల్గొన్నారు.

20న కెరీర్ ఫెస్ట్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల 20వ తేదీ శనివారం జిల్లాస్థాయి కెరీర్ ప్రదర్శనను జ్యోతిరావు పూలే భవన్‌లో నిర్వహించనున్నారు. కార్యాచరణ ఆధారిత అభ్యాస విధానంలో భాగంగా విద్యార్థులు కెరీర్‌కు సంబంధించిన నమూనాలు (మోడల్స్) మాడ్యూల్స్ తయారు చేసి, వివిధ వృత్తులు, అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్ అవకాశాలపై ఆసక్తికరంగా ప్రాయోగికంగా తెలుసుకునే అవకాశం కల్పించనున్నారు. ఈ జిల్లా స్థాయి కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన ఉత్తమ నమూనాల ప్రదర్శనతో పాటు, వివిధ రంగాలకు చెందిన నిపుణులచే ఏర్పాటు చేసిన సమాచార స్టాల్స్ ద్వారా వాస్తవ జీవితంలోని కెరీర్ అవకాశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించనున్నారు. ఈ కెరీర్ ఫెస్ట్ కార్యక్రమం సమగ్ర శిక్ష చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్ ఛాయేంద్ర కుమార్ వారి సమన్వయంతో అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మద్దిపట్ల వెంకట్రమణ వారి సహకారంతో రూపుదిద్దుకుందని చిత్తూరు జిల్లా విద్యాధికారి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కెరీర్ ఫెస్ట్ ద్వారా విద్యార్థుల్లో కెరీర్ అవగాహన పెంపొందించడం, సరైన నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించడం వారి భవిష్యత్ అవకాశాలపై విస్తృత దృష్టిని కల్పించడం లక్ష్యమని డీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400మంది విద్యార్థులు 20 స్టాల్స్‌లో మోడల్స్‌లను ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు.

ఉపాధి చట్టానికి మోడీ తూట్లు

- నోటికి నల్ల రిబ్బన్లతో మౌన దీక్ష



నిరసన తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: దేశంలోని నిరుపేదలకు చేతినిండా పని.. మూడు పూట్లా తిండి పెట్టేందుకు అప్పటి యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి మోడీ తూట్లు పొడుస్తున్నాడని సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు విమర్శించారు. మహాత్మా గాంధీ ఉపాధి చట్టం పేరును జీ రామ్ జీగా మార్చడాన్ని నిరసిస్తూ శనివారం చిత్తూరునగరంలోని గాంధీ విగ్రహం ఎదుట నోటికి నల్ల రిబర్లు కట్టుకుని మౌనదీక్ష చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి చట్టంలో మార్పులు చేసి నిధుల భారాన్ని రాష్ట్రాలకు వదిలి, కేంద్రం పారిపోయే కుట్ర చేస్తోందంటూ మణి మండిపడ్డారు. ఫలితంగా ఉపాధి పథకానికి నిధుల లేమి ఏర్పడి పూర్తిగా రామ్ రామ్ పాడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 2005లో అప్పటి కమ్యూనిస్టుల భాగస్వామ్యంలోని యూపీఏ ప్రభుత్వం పేదలకు మేలు చేకూర్చేలా చేసిన చట్టాన్ని మోడీ ప్రభుత్వం కుట్ర పూరితంగానే నిర్వీర్యం చేయాలని చూస్తోందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై వెనక్కి తగ్గకుంటే తగిన పర్యావసనాలు తప్పవని హెచ్చరించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కొంత మెరుగ్గా ఉన్నదంటే ఈ ఉపాధి పనుల వల్లేనని అన్నారు. అటువంటి చట్టాన్ని గత కొన్నేళ్లుగా బిజెపి ప్రభుత్వం కేటాయింపు తగ్గిస్తూ నిర్వీర్యం చేయడానికి చూస్తోందని, ఇప్పుడు అమాంతంగా ఈ చట్టాన్ని రద్దు చేసేందుకు కుట్రలు పన్నడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వచర్యలను నిలువరించాల్సింది పోయి బలపరచడం సిగ్గుచేటని, ప్రజల సంక్షేమం కోసమే పాటు పడుతున్నామన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ చట్టం విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. సిపిఎం జిల్లా నాయకులు ఓబుల్ రాజు మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలందరూ ఉపాధి లేక అల్లాడుపోతున్న సమయంలో ప్రజలను ఆదుకున్నది ఉపాధి హామీ పథకమేనని గుర్తు చేశారు. మతోన్మాద బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ చట్టాన్ని రద్దు చేయాలని ప్రతి సంవత్సరం నిధులను కోత పెడుతూనే ఉన్నదని ధ్వజమెత్తారు. ఇప్పుడు అదే పద్ధతిలో రాష్ట్రాల 40శాతం భరించాల్సిందేనని చెప్పడం అంటే ఈ పథకం రద్దు చేయడానికేనని అన్నారు. ఉపాధి హామీ పథకం కాపాడుకునేందుకు ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. సిపిఎం నాయకులు సురేంద్రన్, గిరిధర్ గుప్తా, చిట్టెమ్మ, ప్రసాద్, ప్రతాప్ పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు..

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి: యుటిఎఫ్



డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బోధనేతర కార్యక్రమాల పేరుతో నిత్యం ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం తగదని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జీవి.రమణ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్ నాయుడు, ఎన్ మణిగండన్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం చిత్తూరు డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి డీఈవో రాజేంద్ర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖను నాన్ వెకేషన్ శాఖగా మార్చమని కొన్ని ఉపాధ్యా సంఘాలు విద్యాశాఖ కమిషనర్‌కు గతంలో ప్రాతినిధ్యం చేస్తే విద్యాశాఖను నాన్ వెకేషన్ శాఖగా మార్చలేమని గతంలో ప్రభుత్వం పేర్కొన్నదని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యార్థులకు పాఠాలను బోధించాల్సిన ఉపాధ్యాయులపై రోజుకో స్కీమ్ పేరుతో ఒత్తిడి తీసుకువస్తూ ఆదివారాలు, రెండవ శనివారాలు, పండుగ సెలవులలో పని చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, 10వ తరగతి ఉత్తీర్ణత 100శాతం పేరుతో ప్రతిరోజు సాయంత్రం పరీక్ష నిర్వహించి మార్కులు అప్లోడ్ చేయాలని ఒత్తిడి చేయడం ద్వారా మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారుల ఒత్తిడితోపాటు ఉపాధ్యాయులపై రకరకాల స్కీమ్‌లను అమలు చేస్తున్నారని, లేకుంటే షోకాజ్ నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు. కొన్ని ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను 3 నుండి 5 కి.మీ. దూరంలో ఉన్న ఉన్నత పాఠశాలలకు మ్యాప్ చేశారని, అలా మ్యాప్ చేసిన విద్యార్థులకు రవాణా భత్యం చెల్లిస్తామని చెప్పిన విద్యాశాఖ జీవో ఇచ్చినా కూడా ఆచరణలో రకరకాల నిబంధనలు పెట్టి విద్యార్థుల సంఖ్యను కుదించడం సరికాదన్నారు. మ్యాప్ చేసిన విద్యార్థులందరికీ రవాణా భత్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా నాయకులు రెహానా బేగం, రెడ్డెప్ప నాయుడు, ఎస్‌పి బాషా, సిపి ప్రకాష్, కృష్ణమూర్తి, ఏకాంబరం, దక్షిణామూర్తి, పార్థసారథి, ఈశ్వర్, మహేంద్ర, ఎంవి.రమణ, పిసి.బాబు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యం: ఎమ్మెల్సీ




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం నియోజకవర్గంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు ఎంతగానో కృషి చేస్తున్నారని 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కడ కార్యాలయంలో కుప్పం మార్కెట్ కమిటీ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులతో పాడి పరిశ్రమ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం మాట్లాడుతూ.. కుప్పం నియోజకవర్గంలో 99624 ఆవులు ఉండగా ప్రతినిత్యం 4.80లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుందన్నారు. రైతులకు గోపాలమిత్రతో పాటు వెటర్నరీ డాక్టర్లు నిత్యం అందుబాటులో ఉండాలని, పాడి పరిశ్రమ అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. ప్రతి రైతు తమ పాడి ఆవులకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు. త్వరలోనే కుప్పం నియోజకవర్గంలో మదర్, శ్రీజ, ఎస్ డెయిరీలో రానున్నాయని దీంతో పాడి రైతుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందన్నారు. పాడి పరిశ్రమ రైతులకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలను ప్రభుత్వం కల్పిస్తుందని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత ఎదగాలని సూచించారు. కుప్పం నియోజకవర్గంలో 1250 గోకులం షెడ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. పాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు, ఏపీ ఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్, వైస్‌ఛైర్మన్ శరవణ, కమిటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అధికారులకు స్పష్టంచేశారు. శుక్రవారం లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజాదర్బార్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు సమస్యలపై అర్జీదారులు మళ్లీమళ్లీ వస్తున్నారని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజలు అందించిన వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. మేయర్ ఎస్.అముద, నగర పాలక ఏసీపీ నాగేంద్ర, డీఈ రమణ, హౌసింగ్ డీఈ శ్రీధర్ పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ప్రజాదర్బార్‌లో భాగంగా శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహేష్‌తో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, సింగల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు, తహశీల్దార్ షబ్బీర్ బాష, సీఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్

ఇంటర్ యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్ పోటీలకు కుప్పం విద్యార్థి



రేవంత్ కుమార్‌ను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కుప్పం: సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్ పోటీలకు కుప్పం విద్యార్థి రేవంత్ కుమార్ ఎంపికయ్యారు. కుప్పం డిగ్రీ కళాశాలలో బీకాం మూడవ సంవత్సరం చదువుతున్న రేవంత్ కుమార్ తిరుపతిలో నిర్వహించిన ఇంటర్ కాలేజీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యాడు. డిసెంబర్ 25 నుండి చెన్నైలో నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్ పోటీల్లో రేవంత్ కుమార్ పాల్గొననున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎస్ఐలు

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని బైరెడ్డిపల్లి, పెద్ద పంజాణి ఎస్ఐలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కొత్త ఎస్ఐలుగా పోస్టింగ్ పొంది చిత్తూరు తాలూకా ట్రైని ఎస్ఐ గా బైరెడ్డిపల్లి ఎస్ఐ గా విధుల్లో చేరిన కెవి చందన ప్రియ, పెద్ద పంజాణిలో ట్రైని ఎస్ఐగా పని చేస్తూ అక్కడే ఎస్ఐగా పని చేస్తున్న మారప్పలు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన ఎస్ఐలు చందన, మారప్ప

నేడు విద్యుత్‌కు అంతరాయం : ఏఈ



ప్రజాశక్తి- పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరులో ఈ నెల 20వ తేదీ మూడో శనివారం పలమనేరు టౌన్‌లో విద్యుత్ 11 కేవీ సబ్ స్టేషన్ ఈస్ట్ ఫీడర్‌లో మరమ్మతులు కారణంగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ అర్జున్ తెలిపారు. పలమనేరు అర్బన్‌లో వినాయక నగర్, గంటా ఊరు, ఇందిరమ్మ కాలనీ, వైస్సార్ కాలనీ పరిధిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్‌కు అంతరాయం వుంటుందని ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని పలమనేరు విద్యుత్ ఏఈ అర్జున్ వివరించారు.

ఇంటి స్థలం సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-తవణంపల్లి: తవణంపల్లి మండల పరిధిలోని గల్లా వాళ్ళ ఊరు జి. చిన్నస్వామి శివకుమారి ఇంటి స్థల సమస్య వారి అన్న దమ్ములకు 20 సంవత్సరాలుగా పరిష్కారం కాని ఇంటి స్థల సమస్యకు పరిష్కారం లభించింది. జేసీ రాజేంద్ర పటేల్, జిల్లా సర్వేయర్ మండల సర్వేయర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సర్వేయర్ భార్గవి, లీలా ప్రసాద్ 9 గంటలకు గ్రామంలోని చిన్నస్వామి, శివకుమారి ఇంటి సమస్యను గ్రామస్తుల సమక్షంలో పత్రాలను పరిశీలించి ఇంటి స్థలాన్ని సర్వే చేసి డిమ్మలు చూపించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తహశీల్దారు సుధాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

హెల్మెట్ తప్పనిసరి: ఎస్ఐ

ప్రజాశక్తి -పెద్దపంజాణి: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా వాడాలని స్థానిక ఎస్ఐ మారప్ప ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ మారప్ప మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగించాలని వాడాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని నిబంధనలు పాటించని వారికి భారీ జరిమానా తప్పదని ఎస్ఐ మారప్ప హెచ్చరించారు. ఈ ర్యాలీలో ద్విచక్ర వాహనదారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బంగారుపాలెం: ద్విచక్ర వాహనదారులు క్రమం తప్పక హెల్మెట్ వాడాలని తద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు బాధపడే కంటే ముందస్తు హెల్మెట్ వాడి శిరస్సును కాపాడుకోవాలని అన్నారు.

క్రీడా పోటీల్లో ఉపాధ్యాయుల ప్రతిభ

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు డివిజన్ కు సంబంధించిన లీప్ టీచర్స్ క్రీడలలో పురుషుల క్రికెట్, మహిళలకు త్రో బాల్ తదితర ఆటల పోటీలను పలమనేరు ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. పురుషుల క్రికెట్ పోటీల్లో పెద్ద పంజాణి మొదటి బహుమతి, పుంగనూరు ద్వితీయ బహుమతి, మహిళల త్రోబాల్‌లో పెద్దపంజాణి మొదటి బహుమతి, వి కోట ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నారు. పలమనేరు ఎంఈవో విజేతలకు బహుమతులను అందించారు. మొదటి బహుమతి పొందినవారు జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారని ఎంఈవోలు లీలారాణి, బాలసుందరం తెలిపారు. ఈ క్రీడల నిర్వహణ కెపిఈ ప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయులు సహకారంతో నిర్వహించారు.

జాతీయ వాలీబాల్ పోటీలకు రాజుపల్లి విద్యార్థి



కె చరణ్

ప్రజాశక్తి-పెద్దపంజాణి: జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు రాజుపల్లి విద్యార్థి కె చరణ్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ జనార్దన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 69 వ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలుర బాలికల పోటీలు ఈనెల 16,17,18 తేదీల్లో నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించారు. ఈ వాలీబాల్ పోటీల్లో రాజుపల్లి విద్యార్థి చరణ్, నేపల్లి విద్యార్థి నరసింహ, శంకర్రాయల పేట విద్యార్థి రాంప్రసాద్, చిత్తూరు జిల్లా జట్టు తరఫున పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి విజేతగా నిలిచారు. వీరిలో రాజుపల్లి విద్యార్థి కె చరణ్ జాతీయ స్థాయిలో వాలీబాల్ పోటీలకు మన రాష్ట్రం తరఫున పాల్గొనబోతున్నాడని తెలిపారు. జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

ఐక్యంగా పనిచేయాలి: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-కుప్పం: టిడిపి శ్రేణులు చిన్న చిన్న మనస్పర్ధలు పక్కనపెట్టి సమిష్టిగా పనిచేయాలని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తప్పక గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం టిడిపి కార్యాలయంలో శుక్రవారం కుప్పం మండల సమావేశం ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజగోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. వాటిని ప్రజలకు వద్దకు తీసుకెళ్లే బాధ్యత పార్టీ కార్యకర్తలపై వుందన్నారు. అందరూ సమిష్టిగా పని చేసి గుర్తింపు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, రెస్కో చైర్మన్, ప్రతాప్, ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్, కడ అడ్వైజర్ కమిటీ సభ్యుడు రామచంద్ర, సర్పంచులు సంతోష్, ధన శేఖర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

విద్యతోనే అభివృద్ధి

జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: విద్యార్థులు విద్యతోనే జీవితంలో అభివృద్ధి చెందుతామని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని తూగుండ్రం జెడ్పీ హైస్కూల్లో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా ఎస్సే రైటింగ్, క్విజ్, డ్రాయింగ్, పోటీలు నిర్వహించి విద్యార్థులు పది మందికి ప్యాడ్, పెన్నుల ప్యాకెట్, ఫైల్ బుక్, ప్రశంసాపత్రం, మొమెంటో బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు వినియోగదారులు పొదుపుగా వాడుకోవాలని, సొంత ఇల్లు ఉన్నవాళ్లు మిద్దెపై సోలార్ రూఫ్ టాప్ పెట్టుకుంటే కరెంటు ఆదా చేసుకోవచ్చని ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు దినపత్రిక చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ ఈఈ సురేష్ కుమార్, గంగాధర నెల్లూరు విద్యుత్ శాఖ డిఈ శేషాద్రి రెడ్డి, హెచ్ఎం రాజేంద్ర నాయుడు, పెనుమూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్ అలీ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీవరత్నం, విద్యా కమిటీ చైర్మన్ సుధాకర్, విద్యుత్ శాఖ ఏఈలు తనిగ వేలు, వరదరాజులు, లోకేష్ రెడ్డి, లైన్మెన్ సుబ్రమణ్యం, గురుమూర్తి, టిడిపినాయకులు మురళి, దాసరపల్లి శంకర్, జక్కి పాల్గొన్నారు.



ఆన్‌లైనులో మెరిట్ లిస్టు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమం కింద, జిల్లాలోని వివిధ ఆరోగ్య సంస్థలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్న స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్- 11 , ఫిజియోథెరపిస్ట్ (మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్), సపోర్టింగ్ స్టాఫ్, లాస్ట్ గ్రేడ్ సర్వీసెస్ పోస్టులకు సంబంధించిన తుది మెరిట్ లిస్ట్‌కు చిత్తూరు కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆమోదం లభించిందని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి తెలిపారు. ఈ తుది మెరిట్ లిస్ట్‌ను అభ్యర్థుల సమాచారం కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. చిత్తూరు.ఏపీ. జీవోవిజన్ అధికారిక వెబ్‌సైట్‌లో 19 నుండి వరకు ప్రదర్శించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సుధారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని కరసనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను ఆ పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు అమరనాథ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా యుటిఎఫ్ స్టడీ మెటీరియల్ విద్యార్థులు ఎంతో చక్కగా చదివి మంచి ఉత్తీర్ణత సాధిస్తున్నారని, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం సంతోషక రమన్నారు. మేధావులు తయారుచేసిన యుటిఎఫ్ స్టడీ మెటీరియల్‌ను చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, భాస్కర్, రామాంజులు, మనోహర్, ప్రసన్న పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -విజయపురం (నగరి): స్థానిక యూటిఎఫ్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎ జనార్దన్, అధ్యక్షులుగా పి ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా కె సంతోష్ కుమార్, సహాధ్య క్షులుగా సురేష్, ఉలగనాథన్, చంద్రకళ, కోశాధికారిగా మహేష్, జిల్లా కౌన్సిలర్లుగా రవీంద్రబాబు, యువరాజు, కన్నియప్పన్, మురళీకృష్ణ, వెంకటేష్, శేఖర్, హరిదాస్‌లను ఎన్నుకున్నారు. జిల్లా ఆడిట్ సభ్యులు వంశీకృష్ణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మండలంలోని యూటీఎఫ్ సీనియర్ నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ గంగవరం అధ్యక్షుడిగా రామ్మోహన్

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): గంగవరం మండలం యుటిఎఫ్ శాఖ అధ్యక్షుడిగా ఎన్.రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా బి.హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సి.పి.ప్రకాష్ తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివిరమణ ఎన్నికలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్నికల అధికారి సి.పి.ప్రకాష్, ఎన్నికల పరిశీలకులు పి.సి.బాబు నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా దయానంద, సహాధ్యక్షులు గా మునిరాజా, రుక్సానా బేగం, కోశాధికారిగా మురళీక ృష? ఎన్నికైనట్లు ప్రకటించారు. జిల్లా కౌన్సిలర్లుగా అమీర్ వల్లి, రాజేష్ రెడ్డి, గీత, లోకేశ్వరి, భాస్కరయ్య, గురునాథం, చెన్నకేశవులు ఎన్నికయ్యారని తెలిపారు.మండల కార్యదర్శు లుగా గుణశేఖర్ రెడ్డి, కోదండరామిరెడ్డి, కళావతి, సుబ్రహ్మణ్యం, యుగంధర్, తేజోవతి, షణ్ముగం శెట్టి, హరీష్ ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పురుషోత్తం,గురుమూర్తి, నాగభూషణం, పాపయ్య, డివిజన్ నాయకులు ప్రసన్నకుమార్, మంజుల రాణి, ఆరిఫ్, చెన్నకేశవులు, రమేష్ బాబు, హరికృష్ణ పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త మృతికి సంతాపం

ప్రజాశక్తి-వికోట : మండల పరిధిలోని సి.ఎల్లాగరం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం కార్యకర్త సీ.ఎన్. శ్రీనివాసులు రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆ గ్రామానికి చేరుకుని సంతాపం తెలిపారు. మండల టిడిపి నాయకులతో కలిసి శుక్రవారం ఆయన శ్రీనివాసులు రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు రాంబాబు, చౌడప్ప, చంద్రారెడ్డి, సోమశేఖర్, రూహుల్లా, ధీరజ్, శబరీష్, విశ్వనాథ్, కోదండ, జనార్దన్ రెడ్డి, కేశవరెడ్డి పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని బైరెడ్డిపల్లి 2 గంగినాయనిపల్లి గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాలను (ఆర్ఎస్‌కేలు) మండల స్పెషల్ ఆఫీసర్ జి. లక్ష్మి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌కే లలో నిర్వహిస్తున్న రికార్డులు, ఎరువుల క్లెయిమ్‌లు, డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) వివరాలు, రైతులకు సంబంధించిన బకాయిలు, ఫ్లెక్సీలు, అలాగే విత్తనాలు, ఎరువులు తదితర స్టాక్ వివరాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని, ఎరువులు, విత్తనాల పంపిణీలో పారదర్శకత పాటించాలని ఆర్ఎస్‌కే సిబ్బందికి సూచనలు చేశారు. రికార్డుల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందుతున్న సేవలపై ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించిందని, భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ట్రై సైకిళ్ల ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పొడి చెత్త, తడి చెత్త తరలించి గ్రామాలు చెత్తరహిత గ్రామాలుగా తీర్చి దిద్దేందుకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీడీవో వనజ, తహశీల్దారు లోకనాథ పిళ్ళై , మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన ద్వారా ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం పారిశుద్ధ కార్యక్రమాలపై చాలా శ్రద్ధ తీసుకుంటున్నందున పంచాయతీ కార్యదర్శులు చక్కగా ట్రై సైకిళ్లు క్లాప్ మిత్రల ద్వారా ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి మురళి మోహన్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

రూ.30 లక్షల వీధి దీపాలు పంపిణీ



ప్రజాశక్తి- శాంతిపురం: శాంతిపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు 30 లక్షల రూపాయల విలువైన 2,200 లెడ్ లైట్లను స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఎంపీడీవో ఎపిఆర్ కుమార్ అన్ని గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజల నుండి జననాయకుడు, పిజిఆర్ఎస్ ద్వారా పలుమార్లు అభ్యర్థనలు చేశారు. వీటిని ప్రాజెక్ట్ డైరెక్టర్, కడ, కుప్పం వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కుప్పం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు సుమారు 2,200 ఎల్ఇడి లైట్లు అవసరమని సర్వేలో గుర్తించి ప్రతిపాదనలు పంపారు. వెంటనే స్పందించి 2,200 వీధి దీపాలు మంజూరు చేశారు. వీటి విలువ సుమారు 30 లక్షలు అని తెలిపారు. ఈ వీధి దీపాలను ఈనెల 25వ తేదీ లోపు గ్రామాలలోని అవసరమైన చోట అమర్చి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నందిగం ఉదయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, స్టేట్ లేబర్ డైరెక్టర్ విశ్వనాథ నాయుడు, సిఏసీఎస్ అధ్యక్షుడు గోపాల్ , వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏపీ ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా అంబరిషీరాజు



ప్రజాశక్తి- కార్వేటినగరం: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఎ) తాలుకా జీడీనెల్లూరు నియోజకవర్గం కార్యదర్శి గా అంబరిషీరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు వి శివయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కౌన్సిల్ సమావేశంలో కార్వేటినగరం మండలం కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అంబరిషీరాజును ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అంబరిషీ రాజు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయ డానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ క్రమంలో భాగంగా కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది అంబరిషీ రాజును ఘనంగా సన్మానించారు.

ఘనంగా చల్లా రామచంద్రారెడ్డి పుట్టిన రోజు వేడుకలు



శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - రొంపిచర్ల: పుంగనూరు టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రొంపిచర్లలో ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వ హించారు. పుంగనూరు నియోజకవర్గం లోని ప్రజలు భారీగా తరలివచ్చి రామచంద్రారెడ్డికి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు. రొంపిచర్ల టిడిపి అభిమానులతో, భారీ కటౌట్లు, హోర్డింగులతో నిండిపోయింది. భారీ ర్యాలీగా 'చల్లా బాబు రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ అభిమానులు భారీ క్రేన్లతో గజమాలతో ఘన స్వాగతం పలి కారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రొంపిచర్ల మండలంలోని నాలుగు వేల మంది పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు స్వీట్ బాక్సులు పంచిపెట్టారు.

చౌడేపల్లి: పుంగనూరు నియోజక వర్గ టిడిపి ఇన్చార్జి చల్లా రామ చంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. మండల టిడిపి అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు బస్టాండులో చల్లా రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పవన్ కుమార్, ముని వెంకటప్ప, జంపాల శ్రీనివాసులు , వెంకటరమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పల్స్ పోలియోపై అవగాహన

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ నెల 21న ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినివిద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పల్స్ పోలియో ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ ర్యాలీ జడ్పీ హైస్కూల్ ప్రాంగణం నుంచి ప్రారంభమై చెక్‌పోస్ట్ కూడలి, పోలీస్ స్టేషన్ గుండా మండలంలోని ప్రధాన పురవీధులలో కొనసాగింది. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, సూచించారు. ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పల్స్ పోలియో విజయవంతమైతేనే పిల్లలను శాశ్వత వైకల్యాల నుంచి రక్షణ పొందవచ్చాన్నారు. ప్రతి తల్లితండ్రి బాధ్యతగా భావించి తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్వేటినగరం: పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భువనేశ్వరీ అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య సిబ్బందికి పల్స్‌పోలియో నిర్వాహణపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నిర్వహించే పల్సుపోలియో లో సిబ్బందికి కేటాయించిన ప్రాంతాల్లో పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. వలస కూలీల పిల్లలను గుర్తించి వారికి పోలియో చుక్కలను అందించి పోలియో రహిత మండలంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమశ్రీ, పర్యవేక్షకులు, త్యాగు, అంభరిషీరాజు, వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు పలువురు పాల్గొన్నారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గ్రామీణ బ్యాంకు మేనేజర్ తిరుమలయ్య



ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): బీమా పథకాలు సద్విని యోగం చేసుకో వాలని గ్రామీణ బ్యాంకు మేనేజరు తిరుమలయ్య పిలుపు నిచ్చారు. ద్ధర్మపురి పంచాయతీలోని తూర్పు గడ్డ పల్లెలో జి గౌరమ్మ సాధారణ మృతితో ఆమె బ్యాంకు లో చేసిన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద రెండు లక్షలు రూపాయలు బీమా డబ్బులు ఆమె నామిని అయిన కుమారుడు జి జయప్పకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, కొలమాసన పల్లి శాఖ ద్వారా ఇప్పించామని బ్యాంక్ మేనేజర్ తిరుమలయ్య తెలిపారు. ఖాతా దారులందరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాంఘిక భద్రతా పథకం కింద ప్రధానమంత్రి జీవిత బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ లో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకొని అనుకోని ప్రమాదం జరిగినప్పుడు కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బీమా డబ్బులు వారి కుటుంబానికి అందించి ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు.

ఎమ్మెల్యే చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం



ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: ఎమ్మెల్యే చొరవతో స్కూలులో తాగునీటి సమస్య పరిష్కారమైంది. గంగాధర నెల్లూరు మండలంలోని నెల్లెపల్లి జడ్పీ హైస్కూల్ పాఠశాల విద్యార్థులకు తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ దృష్టికి విద్యార్థులు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ థామస్ స్పందించి యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో పాఠశాలకు తాగునీరు బోరును పైప్ లైన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు తాగునీరు అందించడంతో విద్యార్థులందరూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా యాదవ్ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, హెచ్ఎం సుబ్బరత్నమ్మ, పూజాలీ టీచర్లు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరంలోని వృద్ధాశ్రమం లోని వృద్ధులకు శుక్రవారం నగరి కి చెందిన జయరాం నాయుడు మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ప్రతి ఏటా జయరాం వర్ధంతి రోజున అన్నదానం చేస్తామని, వృద్ధులకు తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ద్విచక్ర వాహనం నుండి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం : ద్విచక్ర వాహనం నుండి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని నల్లగాంపల్లి వద్ద గురువారం అర్ధ రాత్రి చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాసులు కథనం మేరకు తిరుపతి బైరాగపట్టడి గ్రామానికి చెందిన పురుషోత్తం కుమారుడు వడ్డే నాగరాజ (55) వికోటలో సమీప బంధువులు మృతి చెందడంతో వెళ్లి ఆ కార్యక్రమాన్ని ముగించుకున్న ద్విచక్ర వాహనంలో మణికంఠ , నాగరాజు ఇద్దరూ తిరుపతికి తిరుగు పయనమయ్యారు. నలగాంపల్లి వద్దకు వచ్చేటప్పటికి నిద్రలో జారుకుని ద్విచక్ర వాహనంలో నుండి జారి కిందపడి తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి- యాదమరి: మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ శుక్రవారం ఉదయం అకస్మికంగా తనిఖీ చేశారు.యాదమరి మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ 14 కండిగ ఉర్దు హైస్కూలు, అనంతరం యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులు ఎంత మంది ఉన్నారు. పదవ తరగతి విద్యార్థులకు వంద రోజుల శిక్షణను అమలు తీరును పరిశీలించారు. స్లిప్ టెస్ట్ పరీక్ష పత్రాలను పరిశీలించి, ప్రత్యేక తరగతులకు విద్యార్థులు అందరూ హాజరై చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని సూచిం చారు. పాఠశాలకు రాణి విద్యార్థులను గుర్తించి, పాఠశాలకు వచ్చే విధంగా సిఆర్‌పిలు, టీచర్స్ తగు శ్రద్ధ వహించాలన్నారు. ప్రాథమిక స్థాయిలో 75రోజుల జిఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం విజయవంతానికి ఉపాధ్యాయులు సహకరిస్తేనే విద్యార్థులు అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో హెచ్ఎల్ఎన్ ప్రసాద్, రుక్మిణి, హెచ్ఎం హేమాలత, టీచర్స్ మధు, తులసి ప్రసాద్, విజయకుమార్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్రైం న్యూస్

బాలికపై అత్యాచారం

నిందితుడు అరెస్ట్



పోలీసుల అదుపులో నిందితుడు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: ఓ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడిపై పోక్సో కేసు నమోదుచేసి అరెస్టు చేశామని వెదురుకుప్పం పోలీసులు శుక్రవారం తెలిపారు. పోలీసుల కథనం మేరకు వెదురుకుప్పం మండలం, బుచ్చిరెడ్డికండ్రిగ వడ్డిండ్ల గ్రామం, ఆళ్లమడుగు పంచాయతీ కి చెందిన 14 సంవత్సరాల బాలికపై జరిగిన లైంగిక దాడిపై ఈ నెల 19వ తేదీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఏడాది ఆగస్టు 24వ తేదీ మధ్యాహ్నం 11 గంటల 12 గంటల మధ్య ఫిర్యాదుదారుల ఇంట్లో జరిగినట్లు తెలుస్తోందన్నారు. గ్రామానికి చెందిన శంకరయ్య కుమారుడు డి మురళి (49) చిన్నారిని బెడ్‌రూమ్ లాక్ చేసి, బెదిరించి మూడుసార్లు బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడని ఫిర్యాదు చేశారు. బాలిక భయపడి ఎవరికీ చెప్పకుండా ఉండటంతో ఈ నెల 18వ తేదీ తీవ్ర కడుపు నొప్పితో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, 22 వారాల గర్భవతి అని వైద్యులు తెలిపారన్నారు. నగరి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సయ్యద్ మొహమ్మద్ అజీజ్ నేతృత్వంలో కార్వేటినగరం సీఐ వెదురుకుప్పం ఎస్ఐ, సిబ్బంది వేగంగా చర్య తీసుకుని ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం 1 గంట సమయంలో దేవలంపేట క్రాస్‌లో నిందితుడు డి మురళిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదుచేసి అరెస్టు చేశామని తెలిపారు. విచారణలో తానే నేరం చేశానని నిందితుడు అంగీకరించాడని తెలిపారు. చిన్నారుల రక్షణకు పోలీస్ విభాగం కట్టుబడి వుందన్నారు.

చలిమంటల్లో పడి వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - రొంపిచర్ల : చలి మంటలో పడి ప్రమాదవశాత్తు వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. రొంపిచర్ల మండలం చిచ్చులు వారి పల్లి పంచాయతీ చంచమా రెడ్డి పల్లె గ్రామం బండమీద పల్లెకు చెందిన మునిశేఖర్ (65) రెండు రోజుల క్రితం పుల్లుగా మద్యం తాగి చలిమంట కాచుకుంటూ ప్రమాదవశాత్తు మంటల్లో పడిపోయాడు. మంటల తీవ్రతకు తీవ్రంగా కాలిపోవడం వల్ల కుటుంబ సభ్యులు తిరుపతి రుయాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు రొంపిచర్ల ఎస్ఐ మధుసూదన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో సర్వేయర్ మృతి

ప్రజాశక్తి -విజయపురం (నగరి): మండలంలోని ఎం కొత్తూరు మార్గంలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో టి తులసీరామ్ (29) విలేజ్ సర్వేయరు మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు విజయపురం మండలం కాళికాపురం సచివాలయలో విలేజ్ సర్వేయర్ తులసీరామ్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన డీఎస్ఎస్ఎల్ఆర్ వీడియో కాన్ఫరెన్సు సమావేశానికి హాజరుకావడానికి నగరికి స్కూటర్‌పై వస్తుండగా దేశమ్మ దేవాలయం సమీపం ఎం కొత్తూరు మార్గంలో ఎదురుగా వచ్చిన బొలేరో లోడ్ వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలపాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. నగరి మున్సిపాల్టీ పరిధిలోని నగరిపేటకు చెందిన ఆయన ఇటీవల గుడుపల్లి మండలం చీకటిపల్లికి బదిలీ అయ్యాడు. ప్రస్తుతం డిప్యూటేషన్‌పై కాళికాపురం సచివాలయంలో పనిచేస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా వీడియో కాన్ఫరెన్సుకు హాజరుకావడానికి వస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పోలీసులు అదుపులో ఎర్రచందనం స్మగ్లర్లు

ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్

నలుగురు పరారీ

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ఎర్రచందనం తరలిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేశామని సీఐ శ్రీనివాసులు పేర్కొన్నా రు. ఎర్రచందనం సంబంధించి అనుమా నితులు సంచరిస్తున్నారని సమాచా రం రావడంతో దాడులు చేపట్టగా అక్టోబర్ 15వ తేదీ మండలంలోని కట్టప్ప గారి పల్లి వద్ద కారులో ఎర్ర చందనం దుంగలు తరలిస్తూ కారు బోల్తా పడ్డ సంఘటనలో చిత్తూరు టౌన్ గ్రీన్ పేటకు చెందిన బాలకృష్ణ కుమారుడు రాజశేఖర్ ఏ రాజబాబు, చిత్తూరుటౌన్ ప్రశాంత్ నగర్‌కు చెందిన మస్తాన్ కుమారుడు ఆరిఫ్, బెంగళూరు రూరల్ కత్తి గనహల్లి చెందిన సయ్యద్ కుమారుడు సయ్యద్ ఫైరోజ్, తమిళనాడు తిరువ న్నామలైకు చెందిన అజిత్, గోవింద్ ఏ గోవిందరాజు ను, ఎస్ఆర పురం మండలం తుంగమిట్ట గ్రామానికి చెందిన కృష్ణయ్య కుమారుడు నవీన్ చిత్తూరు టౌన్ గ్రీన్ పేట భరత్ నగర్‌కు చెందిన బాలకృష్ణ కుమారుడు రాకేష్, చిత్తూరు టౌన్ గిరింపేట భరత్ నగర్ కు చెందిన శ్రీహరి కుమారుడు పునీత్ కుమార్, చిత్తూరు అంబేద్కర్ నగర్ కు చెందిన ముఖేష్‌లపై కేసు నమోదు చేశామని తెలిపారు. రాజశేఖర్, నవీన్, రాకేశ్, పునీత్ కుమార్, ముకేష్ లను అదుపులో తీసుకొని కోర్టుకు తరలించామన్నారు. పరారీలో వున్న నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

లాటరీ విక్రయదారుల అరెస్టు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు పట్టణంలో కేరళ లాటరీ ఆన్‌లైనులో టికెట్ విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్టు చేసి 25,200 రూపాయలు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు పట్టణంలోని దుర్గా హోటల్ సమీపంలోని , ఎమ్మెస్సార్ జంక్షన్ వద్ద వున్న షాపింగ్ కాంప్లెక్స్ వద్ద లాటరీ టికెట్ విక్రయిస్తున్న వ్యక్తుల గురించి అందిన సమాచారంతో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాటుగా శుక్రవారం మధ్యాహ్నం చిత్తూరు టౌన్‌లో దాడులు నిర్వహించి జి కిరణ్, ఎం ముత్తు , ఎస్ శంకర్ , వెంకటేష్, షేక్ బాషా లను ఎమ్మెస్సార్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు. వారి నుండి 22 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE(JUNIOR DIVISION),CHITTOOR
OS NO. 224 OF 2018

Between:
1.P.C.Nagarathnamma
2.C.Bhanu Prakash ...Plaintiffs
And:
C.Anuradha and others ...Defendants

SUIT SUMMONS TO DEFENDANTS No.8 to 10

To
D-8. Y.Vijayalakshmi
W/o Late Y.Rajendra Naidu,
D-9 Y.Kishore
S/o Late Y.Rajendra Naidu,
D-10. Chandana
D/o Late Y.Rajendra Naidu,
No.D-8 to 10 are residents of Amarpuri Village,Near Sivagiri Ashram, Diguvamagham, Thavanampalle Mandal, Chittoor District,AP

Please take summons that the above Plaintiffs filed above case against you and others. The same is posted for your appearance on **06-01-2026.** Hence you are directed appear before above said court on **06-01-2026** at **10-30 A.M** either in person or though an Advocate and file your objections if any, otherwise the matter will be dicided exparte.

Sd/- K.PATTABHI
Advocate for Plaintiff
Place: Chittoor, Date:19-12-2025

విద్యుత్‌తో ముడిపడిన ప్రజా జీవనం..

ప్రజాశక్తి -కార్వేటినగరం: ప్రజా జీవనం ప్రతి క్షణం విద్యుత్‌తో ముడిపడి ఉందని ఎస్సీ ఎంక్వైరీస్ అసెస్మెంట్ క్రిష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని హిందూ ముస్లిం కళ్యాణ మండపంలో సీఎండీ శివశంకర్ ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది తమ విధుల్లో విద్యుత్ వినియోగదారులతో స్నేహపూర్వకంగా మెగులుతూ సేవా భావంతో పని చేయాలన్నారు. నేటి సమాజంలో విద్యుత్ లేకుండా జీవితం ఊహించుకో లేనిదని గుర్తు చేశారు. ఇంటి వెలుగు నుంచి ఆస్పత్రులలో శ్వాస వరకు, పిల్లల చదువు నుంచి రైతు పండించే పంట, పరిశ్రమల వరకు ప్రతి క్షణం విద్యుత్ వినియోగం తోనే జీవన శైలి ఆధారపడి ఉందన్నారు. 24/7 విద్యుత్ సరఫరా అందిస్తున్న సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు. ప్రకృతి విపత్తులు, అధిక లోడ్లు, సాంకేతిక సమస్యల పరిమిత సిబ్బందితో పాటు సమయపాలన ఒత్తిడితో విద్యుత్ సిబ్బంది. మానసికంగా, శారీరకంగా అసటకు గురి చేస్తున్నాయని. ఇవన్నీ లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. అనంతరం పలువురు విద్యుత్ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది చేస్తున్న కృషిని అభివర్ణిం చారు. ఈ కార్యక్రమంలో సీజీఎం రెవిన్యూ మురళి. ఎస్సీ ఆఫరేషన్ చిత్తూరు . ఇస్మాయిల్ అహ్మద్, ఈఈ చిత్తూరు రూరల్, డీఈఈ ఆపరేషన్ అధికారులు. కార్వేటినగరం డివిజన్ ఏడీఈ చంద్రబాబు, శ్రీరంగ రాజపురం, కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాల విద్యుత్ ఏఈలు, సిబ్బంది పలువురు అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

ఎలక్ట్రిక్ సైకిల్‌పై అవగాహన

ప్రజాశక్తి-కుప్పం: సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవతో కుప్పంలో త్వరలో ఇవ్వనున్న ఎలక్ట్రిక్ సైకిల్ పై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు శుక్రవారం కరపత్రాలు ఆవిష్కరించారు. నెట్ జీరో దిశగా కుప్పం నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అందులో భాగంగా సబ్సిడీపై ఎలక్ట్రిక్ సైకిళ్లను ఇస్తున్నారన్నారు. రూ.5 వేలు చెల్లించి ఎలక్ట్రిక్ సైకిల్‌ను బుక్ చేసుకుంటే ప్రతినెల ఈఎంఐ ద్వారా తగ్గిన డబ్బులు చెల్లించుకోవచ్చన్నారు. సబ్సిడీపై అందిస్తున్న ఎలక్ట్రిక్ సైకిళ్లను కుప్పం నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, సోమశేఖర్, మాజీ గంగమ్మ దేవస్థానం ఛైర్మన్ ఆర్ఆర్‌రవి, విస్తీర్ణ కమిటీ సభ్యుడు మంజునాథ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు చెప్పారు. బెంగళూరు, వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గుడిపాలలో నిర్వహించిన ఉచిత గుండె వైద్యశిబిరానికి మంచి స్పందన వచ్చింది. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చి ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైదేహి ఆసుపత్రి చెందిన గుండె వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. గుండెకు సంబంధించి ఈసీజీ, ఎకో, రక్తపరీక్షలు ఉచితంగా చేసి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. వైద్యశిబిరంలో 120మంది వైద్యపరీక్షలు చేయించుకున్నట్లు వైదేహి ఆసుపత్రి కోఆర్డినేటర్ డాక్టర్ లోకేష్ భరణి తెలిపారు. గుడిపాల టిడిపి మండలం ప్రధాన కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం యాదవ్, సింగల్ విండో ఛైర్మన్ ప్రతాప్ నాయుడు, హరి, బాలాజీ నాయుడు పాల్గొన్నారు.



కుప్పం బాదూరు విద్యార్థికి బంగారు పతకం

ప్రజాశక్తి - రామచంద్రపురం: మండలంలోని కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఢిల్లీ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా శుక్రవారం కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజనికుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థి ఢిల్లీ, వ్యాయామ ఉపాధ్యాయులు గోపీనాథ్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఢిల్లీ నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో ఈనెల 16, 17,18 తేదీలలో జరిగిన స్కూల్ గేమ్స్‌లో రాష్ట్రస్థాయి అండర్ –14 బాలబాలికల వాలీబాల్ పోటీలలో బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా జట్టు తరుపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించినట్లు చెప్పారు. విద్యార్థి ఢిల్లీ మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు గోపీనాథ్ తన ప్రతిభను గుర్తించి క్రీడల్లో రాణించేలా మెలకువలు నేర్పించి ప్రోత్సహించారని తెలిపాడు.

నిత్యాన్నదానం ప్రారంభించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పిచ్చాటూరు: టిటిడి అనుబంధ ఆలయాలైన నాగలాపురం, శ్రీ వేదవల్లి సమేత వేద నారాయణ స్వామి ఆలయంలో, నారాయణవనం, శ్రీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం చేపట్టాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం టిటిడి ఈవో అశోక్ సింఘాల్‌ను కోరారు. గురువారం మధ్యాహ్నం తిరుపతి, టీటీడీ పరిపాలనా విభాగ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని ఈఓకు వినతి పత్రం సమర్పించారు. నాగలాపురం ఆలయ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి భక్తులకు స్వామి, అమ్మవార్ల మూల విరాట్ దర్శన భాగ్యం కల్పించాలని ఈఓను కోరారు. నారాయణవనం మండలం లోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం, అవనాక్షమ్మ ఆలయాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అవనాక్షమ్మ ఆలయ సందర్శనకు రావాలని ఈఓను ఆహ్వానించారు.



రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

రైతు సేవా కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు వ్యవసాయ కార్యాలయ పరిధిలోని పలమనేరు అర్బన్ రైతు సేవా కేంద్రాన్ని పలమనేరు అర్బన్ స్పెషలాఫీసర్ డాక్టర్ పి రవీంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. రైతు సేవా కేంద్రం పని తీరును పరిశీలించి, ఆర్ఎస్‌కె నిర్వహణ రిజిస్టర్లను ఆఫీసులో తనిఖీ చేశారు. ఆ తరువాత రైతులతో మాట్లాడుతూ సాగు చేసిన పంటలు గురించి, వాటి సాగు ఖర్చులు, ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంటల సాగులో మెళుకువలు, ప్రకృతి వ్యవసాయం వల్ల లాభాలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సంధ్య , ఆర్ఎస్‌కె ఇన్‌ఛార్జిలు, ఏఈవో కె కుమార్ నాయుడు, మెప్మా మేనేజర్ బాబా , రైతులు పాల్గొన్నారు.



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మున్సిపాలిటీలోని జగనన్న కాలనీలో నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పికేయం ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ శుక్రవారం ప్రారంభించారు. జగనన్న కాలనీలో పూర్తిస్థాయిలో విద్యుత్ వెలుగులో నింపేందుకు నూతనంగా స్ట్రీట్ లైట్స్‌తో పాటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో లో వోల్టేజ్, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని ప్రధానంగా ఎక్కడ స్ట్రీట్ లైట్స్ సమస్య రానివ్వకుండా అదనపు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కడ ఆర్డినైజర్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్ ఏఎంసీ మాజీ ఛైర్మన్ సత్యంద్ర శేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జి కన్నన్ , రెస్కో డైరెక్టర్లు తులసీనాథ్ , శివ దేవర్ , ఆర్ముగం , అమీర్ ,కౌన్సిలర్ లు కస్తూరి వేలు, సోమశేఖర్ , బెస్తకుల కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగల్ , షాదీ మహల్ డైరెక్టర్ షహనాజ్ , యూనిట్ ఇన్‌ఛార్జి డీకే పల్లి మణి పాల్గొన్నారు.

నేటి నుంచి సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా 20, 21వ తేదీల్లో తిరుపతిలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు ఏపీ ఎస్పీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి, పాత తిరుచానూరు రోడ్డులోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వ తరగతి విద్యార్థులకు స్టాల్స్ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. స్టాల్స్ పోటీల్లో విజేతలతోపాటు సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో నిర్వహించిన క్విజ్, వక్తృత్వ పోటీల్లో విజేతలకు ఈనెల 21వ తేదీన రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.